క్లుప్తంగా

వెంకన్నకు క్షీరాభిషేకం

పెందుర్తి: వెంకటాద్రిపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మహర్షి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాతసేవ అనంతరం విశేష క్షీరాభిషేకం జరిపారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

మలేరియా నివారణకు ఇంటింటా స్ప్రేయింగ్



సబ్బవరంలో ఇంటింటా స్ప్రేయింగ్ చేస్తున్న వైద్య సిబ్బంది

సబ్బవరం: సబ్బవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య సిబ్బంది మలేరియా నివారణలో భాగంగా సబ్బవరం సచివాలయం -1లో శుక్రవారం ఇంటింటా స్ప్రేయింగ్ నిర్వహించారు. గ్రామంలో ఒక మలేరియా కేసు నమోదైనట్లు పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎస్ఎస్ చక్రవర్తి తెలిపారు. ఇటువంటి కేసులు నమోదైన గ్రామాల్లో ఏడాదికి రెండు పర్యాయాలు అవసరమైన స్ప్రేయింగ్ చేయించాలని జిల్లా మలేరియా అధికారి వరహాలు దొర వైద్య సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వరహాలు దొర,సబ్బవరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్ఎస్ చక్రవర్తి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఐ. శ్రీనువాసు,ఎంపీహెచ్ఈవో కె. జేసుదాసు, హెల్త్ సూపర్ వైజర్ జి. రాంబాబుతో పాటు మిగిలిన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ పటిష్టతకు కొత్త పరికరాలు



బ్రీత్ ఎనలైజర్స్‌ను ప్రారంభిస్తున్న సీపీ రవిశంకర్

బీచ్ రోడ్డు: నగరంలో ట్రాఫిక్‌ను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు భారీ సంఖ్యలో ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చామని సీపీ రవిశంకర్ అయ్యర్ తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషన్ల కోసం కొనుగోలు చేసిన బ్రీత్ ఎనలైజర్స్, వీల్ లాక్స్, బాడీ వార్న్ కెమెరాలు, రేడియం జాకెట్స్, బటన్ లైట్లను శుక్రవారం ఆర్కే బీచ్ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నిర్వహణకు మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఈ పరికరాలు ఎంతో దోహదపడతాయన్నారు.200 బ్రీత్ ఎనలైజర్స్‌ను కొనుగోలు చేశామన్నారు. రహదారులపై పార్కింగ్ చేసే వాహనాల కోసం 200 వీల్ లాక్స్‌ను కొనుగోలు చేశామన్నారు. వీటితో పాటు పోలీసుల కోసం 200 బాడీ వార్న్ కెమెరాలు, 400 రేడియం జాకెట్స్, 400 బటన్ లైట్లను కొనుగోలు చేసినట్టు చెప్పారు. డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

విజయోస్తు...





నామినేషన్ వేసి వస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

- వైఎస్సార్‌సీపీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా అదీప్‌రాజ్ నామినేషన్
- కార్లు, బైక్‌లతో ర్యాలీగా తరలివచ్చిన పార్టీ నేతలు



అదీప్‌రాజ్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ (ఇన్‌సెట్) నామినేషన్ వేసే ముందు తల్లిదండ్రులు సత్యనారాయణ, రామలక్ష్మి ఆశీర్వాదం తీసుకుంటున్న అదీప్‌రాజ్

పెందుర్తి: వైఎస్సార్ సీపీ పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నంరెడ్డి అదీప్‌రాజ్ నామినేషన్ ఘట్టం అట్టహాసంగా సాగింది. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు తరలివచ్చి అభిమాన నాయకుడు అదీప్‌రాజ్‌కు మద్దతు తెలిపారు. పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఇంటి వద్ద తల్లిదండ్రులు సత్యనారాయణ, రామలక్ష్మి ఆశీర్వచనం తీసుకున్న అదీప్‌రాజ్ రాంపురం నుంచి కార్యకర్తలు, నాయకులు కార్లు, బైక్‌లతో ముందుకు సాగుతుండగా పెందుర్తి చేరుకున్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. పార్టీ శ్రేణులు, అభిమానులకు అభివాదం చేస్తూ అదీప్‌రాజ్ ముందుకు సాగారు. పార్టీ గుర్తు సీలింగ్ ఫ్యాన్ చూపిస్తూ శ్రేణులను ఉత్సాహపరిచారు. 'రావాలి జగన్–కావాలి జగన్' అంటూ పెందుర్తి మార్మోగింది. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ఐదేళ్లలో తాను చేసిన సేవ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలే తనను మరోసారి గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కోన రామారావు, ఆదిరెడ్డి మురళి, మనాలత జోబ్‌దాస్, యతిరాజుల నాగేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, కొటాన రాము, సబ్బవరపు ముత్యాలనాయుడు, చొక్కాకుల గోవింద్, పాలిశెట్టి సురేష్ రాజ్, కర్రి బాబు, కాపుశెట్టి శేషుబాబు, వనం అచ్చింనాయుడు, గొరపల్లి శ్రీను, మెంటి మహేష్, దాడి రమణచిట్టి, దాడి ఉమామహేష్, మధుపాడ అంజి, శరగడం నరసింహమూర్తి, కిల్లి అప్పారావు, బొడ్డు సూర్యప్రకాష్, నక్కా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు నామినేషన్ల జోరు

ఒకే రోజు 10 మంది నామినేషన్ల దాఖలు



నామినేషన్లు వేస్తున్న పిరమిడ్, జై భారత్ పార్టీల అభ్యర్థులు

పెందుర్తి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పెందుర్తి నియోజకవర్గంలో రెండోరోజు శుక్రవారం జోరుగా నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్‌సీపీ నుంచి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ నామినేషన్ వేశారు. జనసేన నుంచి పంచకర్ల రమేష్‌బాబు తరఫున అతని సోదరుడు వెంకటేశ్వరరావు నామినేషన్ వేయగా, జనసేన తరఫున మరో అభ్యర్థిగా పంచకర్ల మహాలక్ష్మి నామినేషన్ వేశారు. జై భారత్ పార్టీ నుంచి కన్నేపల్లి మహదేవ్ కల్యాణ్ శ్రీకాంత్, పిరమిడ్ పార్టీ నుంచి ఈత రోజ, సమాజ్‌వాది పార్టీ నుంచి బోలెం వెంకట మురళి మోహన్, ఇండిపెండెంట్లుగా గుంటూరు వెంకట నరసింహమూర్తి, గుంటూరు శ్రీప్రియ, కూండ్రపు సన్యాసిరావు, ఆడారి నాగరాజు రిటర్నింగ్ అధికారి శేష శైలజకు నామినేషన్ పత్రాలు అందించారు. అభ్యర్థితో పాటు ఐదుగురిని మాత్రమే కార్యాలయంలోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్సాహంగా ఎన్టీపీసీ గ్రామీణ క్రీడోత్సవం

రసవత్తరంగా సాగిన క్రీడాపోటీలు



కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న అతిథులు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



ఉత్సాహంగా సాగుతున్న లాంగ్ జంప్ పోటీలు

అగనంపూడి: క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఏటా గ్రామీణ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని ఎన్టీపీసీ సీజీఎం సంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. ఎన్టీపీసీ సారథ్యంలో పరవాడ మండల స్థాయి క్రీడాపోటీలు లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో క్రీడల పట్ల ఆసక్తి ఉంటుందని, క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా ప్రతిభను వెలికితీయవచ్చన్నారు. లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు మెలగాలన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) జిల్లా కార్యదర్శి ఎం.వి.నాగేశ్వరరావు, జిల్లా పీడీ అండ్ పీఈటీల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎం.నాయుడు, ఎన్టీపీసీ డీజీఎం మహాపాత్రో, సీఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ శివప్రతాప్ సింగ్, మేనేజర్ ప్రకాశరావు, న్యాయ నిర్ణేతలు, ఫిజికల్ డైరెక్టర్లు బి.అన్నాజీరావు, ఎన్.వి.రమణ, లోవరాజు, శ్యామ్, రాజు, శ్రీను, అమ్మాజీ, దేవి, శ్యామల, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎండను లెక్క చేయకుండా..

మండుటెండలను సైతం లెక్కచేయకుండా క్రీడాకారులు ఉత్సాహంగా తలపడ్డారు. తమ ప్రతిభ చూపారు. బాలురు, బాలికల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథులు బహుమతులు అందించారు.

చిన్నయ్యపాలెంలో సీఎం జగన్ రాత్రి బస



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సబ్బవరం: మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం రాత్రి సబ్బవరం మండలంలో బస చేయనుండడంతో.. అందుకు తగిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. చిన్నయ్యపాలెం సమీపంలోని జాతీయ రహదారిని అనుకుని ఉన్న ఓ ప్రైవేట్ లేఅవుట్‌లో ఆయన విడిదికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి కశింకోట మండలంలోని చింతలపాలెంలో బహిరంగసభను పూర్తి చేసుకుని జాతీయ రహదారి మీదుగా పెందుర్తి నియోజకవర్గంలో ప్రవేశించనున్నారు. శనివారం రాత్రి 9 గంటలకు చిన్నయ్యపాలెం చేరుకుని ఆదివారం ఉదయం 9 గంటల వరకు అక్కడే బస చేయనున్నారు. ఈ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే అదీప్‌రాజ్ పర్యవేక్షించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సబ్బవరపు నారాయణమూర్తి, బోను గంగునాయుడు, యువజన విభాగం మండల అధ్యక్షుడు యడ్ల నాయుడు తదితరులు ఉన్నారు.

అంకిత భావంతో పని చేస్తే గుర్తింపు



పాత్రుడు మాస్టారు దంపతులను సత్కరించిన ఉపాధ్యాయులు

పరవాడ: ఏ వృత్తిలోనైనా అంకితభావంతో పనిచేస్తే అందలం ఎక్కిస్తారని వాడచీపురుపల్లి జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.కనకేశ్వరరావు అన్నారు. పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బెహరా వెంకటరమణపాత్రుడు పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. బదిలీపై వచ్చిన అనతికాలంలోనే అందరి ఆదరాభిమానాలు చూరగొన్న పాత్రుడు మాస్టారు సేవలు మరువలేనివన్నారు. వృత్తి పట్ల గౌరవం ఉంటే ఆ ఉద్యోగికి ఎనలేని అభిమానం దక్కుతుందన్నారు. అనంతరం పాత్రుడి మాస్టారు దంపతులను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఫిజికల్ డైరెక్టర్ జి.అన్నాజీరావు, ఉపాధ్యాయులు విక్టోరియా ఫ్రాన్సిస్, బి.రమేష్‌బాబు, ఖగేశ్వరరావు, ఎస్.ఎస్.రెడ్డి, వరలక్ష్మి, అప్పలనాయుడు, శ్రీనివాసరావు, ధనుంజయ నాయుడు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

తరలి వెళ్లిన నాయకులు



అదీప్‌రాజ్ నామినేషన్‌కు తరలివెళ్లిన దేశపాత్రునిపాలెం నాయకులు

పరవాడ: పెందుర్తి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ నామినేషన్ కార్యక్రమానికి శుక్రవారం మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు ఆధ్వర్యంలో పరవాడ, తానాం, వెన్నలపాలెం, గొర్లివానిపాలెం, ఈ.బోనంగి, వాడచీపురుపల్లి, నాయుడుపాలెం, పెదముషిడివాడ, కన్నూరు, ముత్యాలమ్మపాలెం, రావాడ తదితర గ్రామాల నుంచి 75 కార్లలో శుక్రవారం ఉదయం ర్యాలీగా తరలివెళ్లారు. అలాగే మండల వైస్ ఎంపీపీ బి.నాగేశ్వరరావు, అప్పలరాజు, జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, నాయకులు బొంది అచ్చిబాబు, గొర్లి గోపి, పల్లా అప్పారావు, గొల్లవిల్లి శ్రీను, కె.ఉమా, ఎం.అప్పారావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు కార్లు, ద్విచక్ర వాహనాలపై తరలివెళ్లారు.

- జీవీఎంసీ 79 వార్డు సీనియర్ నాయకుడు కాసు అంజిరెడ్డి ఆధ్వర్యంలో దేశపాత్రునిపాలెం పరిసర గ్రామాల నుంచి వాహనాలపై తరలివెళ్లారు.

ఆస్పత్రుల్లో అగ్నిమాపక పరికరాలు ఉండాలి

సబ్బవరం: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సబ్బవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. రోగులను రెస్క్యూ చేసే విధానాన్ని తమ ప్రదర్శనల ద్వారా అగ్నిమాపక సిబ్బంది వైద్య సిబ్బందికి చూపించారు. అగ్నిప్రమాదాలను నియంత్రించడంపై సబ్బవరం పీహెచ్‌సీతో పాటు మరో ప్రైవేటు ఆస్పత్రిలో మాక్ డ్రిల్ నిర్వహించారు. అన్ని ఆస్పత్రుల్లో అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉండాలని,అగ్నిమాపక శాఖ నిరభ్యంతర పత్రం పొందాలని అగ్నిమాపక అధికారి జీవీ సత్యరాజు సూచించారు. కార్యక్రమంలో సబ్బవరం పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి ఎస్ఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎల్‌తో విద్యార్థుల మేధస్సుకు పదును



ప్రదర్శనలను పరిశీలిస్తున్న ఎంఈవో మూర్తి, ఉపాధ్యాయులు

సబ్బవరం: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో అటల్ కమ్యూనిటీ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్‌వీవీ సత్యారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ఎంఈవో బీఎస్ఆర్ మూర్తి ప్రారంభించారు.గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను సందర్శించి అభినందించారు. సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ విద్యార్థులు నమూనాలను పరిశీలించిన తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఎంఈవో అటల్ టింకరింగ్ ల్యాబ్(ఏటీఎల్) ప్రాముఖ్యతను,వినియోగ విధానాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అటల్ ఇన్‌చార్జి టి. రాంబాబు,వైస్ ప్రిన్సిపాల్ చిరంజీవి,జానకీరామ్,ప్రభాకర్,తిరుపతిరావు,మోహన్ రావు పాల్గొన్నారు.

సింహగిరికి కల్యాణ శోభ



కొట్నాల ఉత్సవంలో పసుపుకుంకమలు దంచుతున్న దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి దంపతులు, అర్చకులు, ఉద్యోగులు

పరవశించిన భక్తజనం



హోమం నిర్వహిస్తున్న ప్రధానార్చకుడు రమణాచార్యులు

సింహాచలం: చైత్రశుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణ శోభతో సింహగిరి ప్రజ్వరిల్లింది.విద్యుద్దీపకాంతులతో సింహగిరి కాంతులీనింది. గిరి అంతా భక్తజన సంద్రమైంది.మధ్యాహ్నం 3గంటలకు కొట్నాల ఉత్సవంతో కల్యాణోత్సవ ఘట్టాలు రాత్రి జరిగిన కల్యాణోత్సవ వేడుకతో ముగిశాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని కనులారా తిలకించి తరించారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, అర్చకులు పసుపుకుంకుమలు దంచి కొట్నాల ఉత్సవాన్ని నిర్వహించారు. తదుపరి ఆలయ ధ్వజస్తంభం వద్ద గరుడాళ్వార్ చిత్రపటాన్ని ఎగురవేసి ధ్వజారోహణ గావించారు. తదుపరి సింహగిరి మాడ వీధుల్లో ఎదురు సన్నాహోత్సవం, రథోత్సవం, నృసింహ మండపంలో కల్యాణోత్సవం వైభవంగా జరిగాయి. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన నృత్యప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

అయ్యప్ప ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన



అయ్యప్ప దేవాలయంలో ప్రతిష్ఠించిన ధ్వజస్తంభం

పెందుర్తి: సుజాతనగర్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభానికి శుక్రవారం ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ముందుగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణల నడుమ ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేశారు. పూర్తిగా ఇత్తడి తొడుగు వేయించేందుకు రూ.7 లక్షలను స్థానికవాసి చెరుకూరి వెంకటరావు, అతని కుమారుడు శ్రీనివాసరావు సమకూర్చారు. ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేపట్టారు.